సుప్రసిద్ధ రష్యన్ రచయిత ఆంటన్ చెకోవ్ "అంకిల్‌వన్యా" అనే నాటకానికి ఇది విద్వాన్ విశ్వం అనుసరణ. ఇందులోని ఒక్కొక్క పాత్ర, ఒక్కొక్క విశిష్టత, వ్యక్తిత్వం కలది. దేనికాపాత్ర స్వతంత్రం, సముఖం. మన స్తత్వ పరిణతిని అతి సున్నితంగా చూపించగల శక్తి చేకోవు సొమ్ము. విప్లవానికి ముందున్న రష్యా వాతావరణానికి, మన వాతావరణానికి, సారూప్యం ఎక్కువ. అయినప్పుడు ఉభయదేశాల మానవ మనఃప్రవృత్తులలోకూడా మార్పు అంతగా కనిపించకపోవడం అబ్బురం కాదు. కనుక, విద్వాన్ విశ్వం ఈ నాటికకు పూర్తిగా తెలుగు తన మిచ్చినా, మూలంలోని చేవ, జగి, చెక్కుచెదరక పోవడం సహజం.

—ఎడిటర్



జీవిత రంగంలో సహజసిద్ధమైన వాంఛలకూ, సమాజం మానవులపై విధించే నియమ నిబంధనలకూ మధ్య నిరంతర సంఘర్షణ కనబడుతూవుంటుంది. వ్యత్యాసాలూ, విరోధాలూ అతి స్పష్టంగా కనిపించే సంధియుగంలో కుటుంబంలాంటి చిన్న ప్రపంచంలో కూడ సంఘర్షణ తప్పనిసరి—ఈ సంఘర్షణ చిత్రణే చెకోవ్ లక్ష్యం.

# సత్యం మామ

## (నాటిక)

## పాత్రలు

స్థలం: రామనాథం ఎస్టేటు.
కాలం: వర్తమానం.

1. రామనాథం: రిటైరయిన ప్రొఫెసరు; వయసు 65
2. సుజాత: అతని రెండవ భార్య; వయసు 25
3. లలిత: అతని తొలి భార్య కూతురు; వయసు 20
4. సుబ్బమ్మ: అతని తొలి భార్య తల్లి; వయసు 60
5. సత్యనారాయణ: ఆమె కొడుకు; వయసు 45
6. విశ్వనాథం: ఒక డాక్టరు; వయసు 35
7. వెంకటేశ్వర్లు: ఆస్తిపోయిన భూస్వామి.
8. వెంకమ్మ: ముసలిదాది.
9. ఒక కూలీ

## మొదటి అంకం

తోట: ఇంటి వరాండా కనిపిస్తూవుంటుంది. ఒక బల్లచుట్టూ కుర్చీలు వేశారు. బల్లమీద టీ, పాలు, గ్లాసులు ఉన్నవి. ఒక కుర్చీపై పిడే ఉన్నది. బల్లకుకొంతదూరంలో చెట్టుకొక ఉయ్యాల ఉన్నది. మధ్యాహ్న సమయం; మబ్బు పట్టడం వల్ల మసకగా ఉన్నది.

వెంకమ్మ, లావాటిమనిషి: నెమ్మదిగా కదులుతుంది. ఆమె బల్లకు దగ్గరగా కూర్చున్నది. ఆమె చేతిలో కుట్టుతున్న రవిక, సూదీ దారం ఉన్నవి.

డాక్టరు విశ్వనాథం ఆమె దగ్గరగా పచారు చేస్తున్నాడు. వెంకమ్మ ఒక గ్లాసులో టీ పోసి విశ్వనాథానికి అందిస్తుంది.

వెంకమ్మ: తీసుకో బాబయనా విశ్వనాథం!

(క్షణం విశ్రాంతం) వెంకమ్మా, నే విక్కడికి రావడం మొదలు పెట్టిఎన్నేళ్ళయింది?

వెంకమ్మ: (ఆలోచిస్తూ) ఎన్నేళ్ళు! మీరీ ప్రాంతం వచ్చిందెప్పుడు? అప్పటికింకా లలిత తల్లి బ్రతికే ఉంది. ఆమె రెండేళ్ళకు చనిపోతుం దనగా వచ్చారు. అంటే, పదకొండేళ్ళు. (కాసే పాగి) ఇంకా కొంచెం ఎక్కువే అయిందేమో!

విశ్వ: అప్పటికీ ఇప్పటికీ నేను చాలా మారానా?

వెంకమ్మ: చాలా మారారు. ఆ రోజుల్లో వయసులో అందంగా ఉన్నారు. ఇప్పుడైతే ముసలితనం వస్తోంది. అంతఅందమూలేదు. మరొకటి, కాస్త తాగడం నేర్చుకున్నారు.

విశ్వ: నిజమే పదేళ్ళలో ఎంత మారి పోయ్యాను! తలకుమించిన పనిమూలంగా ఇలా ...

వెంకటేశ్వర్లు: గొప్ప భావమండీ!

లలిత: రేపు విశ్వనాథంగారి వనానికి వెళదాం నాన్నా?

సత్య: టీ సిద్ధంగా ఉంది.

రాము: దయచేసి గదిలోకే పంపించండి. వ్రాసుకోవలసినపని చాలా వుంది.

...

సత్య: ఏమంటే - ఈమె పాతివ్రత్యం తొలి నుంచీ కొనదాకా ఆత్మవంచనే. అందులో ఏదో ఉదాత్తత ఉందన్నమాట. సరే-కాని, అది సహేతుకమైందిమాత్రం కాదు. తాను భరించలేని ముసలి మగణ్ణి వంచించడం అవినీతి! కాని ఆ అమ్మాయి పవిత్ర యవ్వనాన్ని, జీవనేచ్ఛను పీక నులిమి వెయ్యడం మట్టుకు - అవినీతి,కాదు!

వెంకటేశ్వర్లు: (గద్గదికతో) సత్యంగారూ, మీ రిలా అంటుంటే నే వినలేను. చాలించండి! తన ...

... వచ్చిన సిద్ధాంతాన్నే. ఆయన్నిప్పుడు ఖండిస్తున్నాడు — ఘోరం!

సత్య: అందులో ఘోర మేమీలేదమ్మా. నీటి పూర్తికాని ముందు—

సుబ్బ: మరి నేను మాట్లాడాలి—?

సత్య: యాభైయేళ్లగా మాటలు, మాటలు. చర్చలు విరగడ తరగడ లేకుండా జరుపుతూనే ఉన్నాం—పుస్తకాలు చదువుతూనే ఉన్నాం. ఇక చాలించుకోడం మంచిది.

...

...భూమినినగ్నంచేసి సంతోషిస్తారు. అలాగే మనుషుల్లోని పవిత్రతను, ఉదాత్తతను, త్యాగాన్ని, ఔదార్యాన్ని నాశనంచేసి లోకంలో ఉత్తమ గుణాలనే నిర్మూలించ జూస్తున్నారు. మీ సొంతం చేసుకునేదాకా ఏ ఆడదాన్నీ దాని గతికి దాని వదిలిపెట్ట రెందుకు? ఇంతకూ అనాక్షదన్నట్టు మీ అందరిలోనూ విధ్వంసక రాక్షసశక్తి అంతర్గతమై ఉంది. మీకు చెట్లన్నా, పక్షులన్నా, స్త్రీలన్నా, తోడి మనుషులన్నా ఏమాత్రం దయా దాక్షిణ్యాలు లేవు!

సత్య: ఈ వేదాంతం వదిలిపెట్టనుబాత— ఎందుకువచ్చిన వేదాంతమిది!(కాసేపు విశ్రాంతం).

సుజాత: ఆ డాక్టరు ముఖం చాల సున్నితమైనది. ఆకర్షకమైన ముఖం. లలితను అతనాకర్షించాడు. ఆ అమ్మాయి డాక్టరును ప్రేమించింది. నే నర్థం చేసుకున్నాను. నేవచ్చింతర్వాత అతను మూడుసార్లువచ్చాడు. కాని నాకు తగవి...

...

## ఆంటన్ చెకోవ్ అనుసరణ: విద్వాన్ విశ్వం

ఆలో మోహనా ... Distributors: 1. Ganjam Dist. Tangudu Gopalam & Sons, Berhampur. 2. Vizag Except Eastern Zone: Sree Rama & Co., Vizianagaram. 3. Guntur & Kistna Dists. Shapratapmal Amolakchand Co., Vijayawada (Kistna Dist.)

అమృతాంజనం


BENGAL ENGINEERING WORKS
8, KUCHIL SARKAR 1ST. LANE HOWRAH

ఐ జె టమ్



బహుమతి ...
KAVIRAJ M. KABYATIRTHA, 70, Cornwallis Street, Calcutta-6.

"లక్ష్మీ బ్రాండ్"

దివ్యలక్ష్మి మెటల్ వర్క్స్ విజయవాడ 2

AT HALF PRICE! For Next Two Weeks Only
An Final SPECIAL Concession



3 Yrs. Guarantee

YOUNG INDIA WATCH CO. POST BOX No. 6714, CALCUTTA

ఆలస్యముగా బహిష్టు ...
Anglo-American Stores (A.P.M.) Fall Bazaar, DELHI.

నపుంసకత్వము ... "శుక్రరాజ్"
BHARATI OUSHADHALAYA (A. P.), 126/2, Hazra Road, Calcutta-26.

Imperial Trading, Sadar Bazar

Source: Press Academy Website, Andhraprabha Magazine, 1950

Disclaimer: This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/